e-book

ఈనాడు

ప్రతిభ

pratibha.eenadu.net / eenadupratibha.net

కరెంట్ అఫైర్స్

మే - 2022

అన్నిరకాల పోటీపరీక్షలకు

- వివరణాత్మక సమాచారం
- బిట్‌బ్యాంక్

క్రీడలు

ఐపీఎల్-2022

- 2022లో జరిగిన 15వ ఐపీఎల్‌లో 10 జట్లు పాల్గొన్నాయి.
- లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ ఈ ఐపీఎల్ సీజన్‌లో కొత్త జట్లు.
- టోర్నీ విజేత: గుజరాత్ టైటాన్స్
  ⇒ నగదు బహుమతి రూ. 20 కోట్లు
- రన్నర్: రాజస్థాన్ రాయల్స్
  ⇒ నగదు బహుమతి రూ. 13 కోట్లు
- మూడో స్థానం - రాయల్ ఛాలెంజర్స్ (బెంగళూరు)
  ⇒ నగదు బహుమతి రూ. 7 కోట్లు
- నాలుగో స్థానం - లఖ్‌నవూ సూపర్ జెయింట్స్
  ⇒ నగదు బహుమతి రూ. 6.5 కోట్లు
- ఆరంజ్ క్యాప్ - జోస్ బట్లర్ (రాజస్థాన్ రాయల్స్)
  ⇒ అత్యధిక పరుగులు (863)
  ⇒ నగదు బహుమతి రూ. 15 లక్షలు
- పర్పుల్ క్యాప్ - చాహల్ (రాజస్థాన్ రాయల్స్)
  ⇒ 27 వికెట్లు, నగదు బహుమతి రూ. 15 లక్షలు
- అత్యంత విలువైన ఆటగాడు - జోస్ బట్లర్
  ⇒ నగదు బహుమతి రూ. 10 లక్షలు
- అత్యధిక సిక్స్‌లు (బౌండరీస్) కొట్టిన (రాజస్థాన్ రాయల్స్) బ్యాటర్ - జోస్ బట్లర్ - 45 సిక్స్‌లు
  ⇒ నగదు బహుమతి రూ. 10 లక్షలు
- గేమ్ ఛేంజర్ ఆఫ్ ద సీజన్ - జోస్ బట్లర్
  ⇒ నగదు బహుమతి రూ. 10 లక్షలు
- అత్యధిక ఫోర్లు - జోస్ బట్లర్- 83 ఫోర్లు
- ఫెయిర్ ప్లే అవార్డు - రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్
- ఎమర్జింగ్ ప్లేయర్ - ఉమ్రాన్ మాలిక్ (హైదరాబాద్)
- సూపర్ స్ట్రయికర్ ఆఫ్ ద సీజన్ - దినేష్ కార్తీక్ (బెంగళూరు)
- బెస్ట్ క్యాచ్ - ఎవిన్ లూయిస్ (లఖ్‌నవూ)
- ఫాస్టెస్ట్ డెలివరీ ఆఫ్ ది సీజన్ అవార్డు - లాకీ ఫెర్గూసన్ (గుజరాత్ టైటాన్స్)
- దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం అయిన అహ్మదాబాద్‌లోని మొతేరా (నరేంద్ర మోదీ స్టేడియం) లో ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌ని 1,04,859 మంది వీక్షించడంతో, పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అత్యధిక అభిమానులు హాజరైన మ్యాచ్‌గా రికార్డు నెలకొల్పింది.
- ఫైనల్‌లో రాజస్థాన్ రాయల్స్ పరుగులు - 130/9 (20 ఓవర్లలో)
- ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్ పరుగులు - 133/3 (18.1 ఓవర్లలో)
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ (ఫైనల్) - హార్దిక్ పాండ్య

ఐపీఎల్ విజేతలు

1) 2008 - రాజస్థాన్
2) 2009 - డెక్కన్ ఛార్జర్స్ (హైదరాబాద్)
3) 2010 - చెన్నై
4) 2011 - చెన్నై
5) 2012 - కోల్‌కతా
6) 2013 - ముంబయి
7) 2014 - కోల్‌కతా
8) 2015 - ముంబయి
9) 2016 - సన్‌రైజర్స్ (హైదరాబాద్)
10) 2017 - ముంబయి
11) 2018 - చెన్నై
12) 2019 - ముంబయి
13) 2020 - ముంబయి
14) 2021 - చెన్నై
15) 2022 - గుజరాత్

www.eenadupratibha.net

ఐపీఎల్‌లో ఇప్పటివరకు నెగ్గిన జట్లు

1) రాజస్థాన్ - ఒక సారి (2008)

2) డెక్కన్ ఛార్జర్స్ (హైదరాబాద్) - ఒక సారి (2009)

3) సన్‌రైజర్స్ (హైదరాబాద్) - ఒక సారి (2016)

4) కోల్‌కతా - 2 సార్లు (2012, 2014)

5) చెన్నై - 4 సార్లు (2010, 2011, 2018, 2021)

6) ముంబయి - 5 సార్లు (2013, 2015, 2017, 2019, 2020)

7) గుజరాత్ - ఒక సారి (2022)

నోట్:

- ఐపీఎల్ ఎక్కువసార్లు నెగ్గిన జట్టు ముంబయి (5 సార్లు).
- ఐపీఎల్ నెగ్గిన 7వ జట్టు - గుజరాత్.
- ఐపీఎల్ 2022 గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ - హార్దిక్ పాండ్య.
- ఐపీఎల్ 2022 రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ - సంజు శాంసన్.
- గుజరాత్ టైటాన్స్ యజమాని - ఎరిలియా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (సీవీసీ కేపిటల్ పార్ట్‌నర్స్).

థామస్ కప్-2022

- థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగింది. ఇది 32వ థామస్‌కప్.
- థామస్ కప్ 2022 విజేత - ఇండియా
- 73 ఏళ్ల చరిత్ర ఉన్న థామస్‌కప్‌లో ఇండియా విజేత కావటం ఇదే తొలిసారి.
- 14 సార్లు థామస్‌కప్ ఛాంపియన్ అయిన ఇండోనేషియాపై 3-0తో ఇండియా గెలిచింది.
- థామస్‌కప్ టైటిల్ సాధించిన 6వ దేశం ఇండియా.

⇒ ఇండోనేషియా 14, చైనా 10, మలేషియా 5 సార్లు గెలవగా, డెన్మార్క్, జపాన్, ఇండియా ఒక్కోసారి నెగ్గాయి.

నోట్:

- థామస్‌కప్ పురుషులు పాల్గొనే టీమ్ ఈవెంట్.
- ఉబర్ కప్ మహిళలు పాల్గొనే టీమ్ ఈవెంట్.
- 2022 ఉబర్ కప్ విజేత - దక్షిణ కొరియా (చైనాపై నెగ్గింది).
- 2022 థామస్‌కప్‌లో ఇండియా నుంచి 10 మంది పాల్గొన్నారు.

మహిళా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో నిఖత్ జరీన్‌కు స్వర్ణం



నిఖత్ జరీన్ మే 19న ప్రపంచ మహిళా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం నెగ్గింది. ఈమెది తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా. 52 కేజీల ఫ్లై వెయిట్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన జుటమాస్ జిట్‌పాంగ్‌ను 5-0తో ఓడించి స్వర్ణం గెలిచింది. ప్రపంచ మహిళా బాక్సింగ్ ఛాంపియన్ అయిన మొదటి తెలంగాణ మహిళగా నిలిచింది. ఈ టోర్నీ టర్కీలోని ఇస్తాంబుల్‌లో జరిగింది.

నోట్: ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం నెగ్గిన 5వ భారతీయ మహిళ నిఖత్ జరీన్.

1) మేరీకోమ్ - మణిపుర్ - 6 స్వర్ణాలు (2000, 2005, 2006, 2008, 2010, 2018)

2) సరితాదేవి - ఒక సారి (2006) - మణిపుర్

3) జెన్నీ ఆర్‌ఎల్ - ఒక సారి (2006) - మిజోరం

4) లేఖ - ఒక సారి (2006) - కేరళ

5) నిఖత్ జరీన్ - ఒక సారి (2022) - తెలంగాణ

www.eenadupratibha.net

బధిరుల ఒలింపిక్స్ - 2021

- 24వ వేసవి బధిరుల ఒలింపిక్స్ బ్రెజిల్‌లోని కాక్సియాస్ దోసుల్ నగరంలో జరిగాయి (2022 మే 1 నుంచి మే 15 వరకు).
- నినాదం (మోటో) - స్పోర్ట్స్ కమ్స్ ఫ్రం అవర్ హార్ట్స్
- మస్కట్ - కోయెటి
- 71 దేశాల నుంచి 2349 మంది పాల్గొన్నారు. భారత్ నుంచి 64 మంది పాల్గొన్నారు.

	స్వర్ణం	రజతం	కాంస్యం	మొత్తం
మొదటి స్థానం - ఉక్రెయిన్	62	38	38	138
రెండో స్థానం - అమెరికా	20	11	34	65
ఇండియా 9వ స్థానం	8	1	7	16

మరికొన్ని..

- ఛాంపియన్స్ లీగ్ (ఫుట్‌బాల్) టైటిల్ విజేత - రియాల్ మాడ్రిడ్ (14వ సారి).
- 12వ హాకీ ఇండియా జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్ 2022 టైటిల్ విజేత - ఉత్తర్‌ప్రదేశ్.
- అమెరికాలో జరిగిన మియామి గ్రాండ్ ప్రి 8 ఫార్ములావన్ రేసులో రెడ్‌బుల్ రేసర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ విజేతగా నిలిచారు.
- సైప్రస్ అంతర్జాతీయ అథ్లెటిక్స్ మీట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ జ్యోతి స్వర్ణ పతకం సాధించింది. 100 మీ. హర్డిల్స్ ఫైనల్లో జ్యోతి యెర్రాజీ 13.23 సెకన్లలో గమ్యానికి చేరింది.
- గ్రీస్‌లోని రోడ్స్‌లో జరిగిన ప్రపంచ క్యాబెట్, యూత్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-8 విభాగంలో అశ్వత్‌కు స్వర్ణం దక్కింది.
- ప్రతిష్ఠాత్మక సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేత కేరళ. ఫైనల్లో బెంగాల్‌పై విజయం సాధించింది. ఈ టోర్నీ కేరళలో జరిగింది. సంతోష్ ట్రోఫీలో కేరళ నెగ్గడం ఇది 7వ సారి.
- జాతీయ సీనియర్ మహిళల టీ 20 టైటిల్ రైల్వేస్ సొంతం చేసుకుంది. ఫైనల్లో మహారాష్ట్రపై విజయం సాధించింది.
- 2022 చైనాలో హాంగ్‌జౌలో జరగాల్సిన ఆసియా క్రీడలను వాయిదా వేశారు.
- ఒకే సంవత్సరంలో రెండవ సారి ప్రపంచ ఛాంపియన్ అయిన మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించిన భారతీయ గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద.
- 12వ హాకీ ఇండియా సబ్ జూనియర్ ఉమెన్ నేషనల్ ఛాంపియన్‌షిప్ 2022 టైటిల్ విజేత - హరియాణా
- ఐపీఎల్ చరిత్రలో 700 ఫోర్లు కొట్టిన తొలి ఆటగాడు శిఖర్ ధావన్.
- 2022 సంవత్సరానికిగాను ప్రతిష్ఠాత్మక విజ్డన్ ఈ ఏటి మేటి క్రికెటర్లు (క్రికెటర్స్ ఆఫ్ ది ఇయర్) - 2021' అవార్డులకు రోహిత్‌శర్మ, జస్ప్రీత్ బుమ్రా ఎంపికయ్యారు.
- ఐడబ్ల్యూఎఫ్ జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత వెయిట్‌లిఫ్టర్ హర్షద శరద్ గరుడ్ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో స్వర్ణం నెగ్గిన తొలి భారత క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పింది.

www.eenadupratibha.net

సదస్సులు - సమావేశాలు



ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2022 మే 2 నుంచి 4 వరకు ఐరోపా దేశాలైన జర్మనీ, డెన్మార్క్, ఫ్రాన్స్‌లో పర్యటించారు.

జర్మనీ పర్యటన (మే 2, 2022)

జర్మనీలో మోదీ పర్యటించడం ఇది అయిదో సారి. తాజా పర్యటనలో జర్మనీ రాజధాని బెర్లిన్‌లో ఆ దేశ ఛాన్సలర్ ఒలాఫ్‌స్కోల్జ్‌తో సమావేశమయ్యారు. పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణపై భారత్, జర్మనీ సంయుక్త ప్రకటన చేశాయి. అటవీ విస్తీర్ణం పెంపులో సహకారానికి ఉద్దేశించిన ఈ అవగాహనపై రెండు దేశాల పర్యావరణ మంత్రులు వర్చువల్ విధానంలో ఆమోదం తెలిపారు.

డెన్మార్క్ పర్యటన (మే 3, 2022)

డెన్మార్క్‌లో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. డెన్మార్క్ రాజధాని కోపెన్‌హేగన్‌లో ఆ దేశ ప్రధాని మెట్ ఫెడరిక్సన్‌తో సమావేశమయ్యారు. ఇండియా - డెన్మార్క్ బిజినెస్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్నారు. కోపెన్‌హేగన్‌లో భారత్-నార్డిక్ దేశాల శిఖరాగ్ర సదస్సు మే 4, 2022న జరిగింది. ఈ సమావేశంలో నార్డిక్ దేశాలైన స్వీడన్ ప్రధాని మాగ్డలీనా అండర్సన్, ఫిన్లాండ్ ప్రధాని సన్నా మిరెల్లా మరీన్, ఐస్‌లాండ్ ప్రధాని కట్రిన్‌యా కోబ్‌స్డోట్టిర్, డెన్మార్క్ ప్రధాని ఫెడరిక్సన్, నార్వే ప్రధాని జోనస్ గూర్‌స్తోరా పాల్గొన్నారు.

ఫ్రాన్స్ పర్యటన (మే 4, 2022)

- మోదీ ఫ్రాన్స్‌లో పర్యటించడం ఇది 5వ సారి. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఆ దేశ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశమయ్యారు. భారత్ - ఫ్రాన్స్ మధ్య దౌత్య సంబంధాలకు ఈ ఏడాది 75 ఏళ్లు పూర్తయ్యాయి.

మరికొన్ని..

- కొవిడ్-19పై రెండో గ్లోబల్ శిఖరాగ్ర సదస్సు - 2022 అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆధ్వర్యంలో వర్చువల్‌గా జరిగింది.
- అటవీ నిర్మూలనకు వ్యతిరేకంగా UNCCD-COP-15 శిఖరాగ్ర సమావేశం కోటిడి ఐవరీ కోస్ట్‌లోని అబిడ్జాన్‌లో జరిగింది.
- బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశాన్ని 2022, మే 19న చైనా నిర్వహించింది.
- భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2022, మే 26న కేరళలోని తిరువనంతపురంలో జాతీయ మహిళా శాసనసభ్యుల సదస్సును ప్రారంభించారు.
- నేషనల్ మినరల్ కాంగ్రెస్ 2022 భువనేశ్వర్‌లో జరిగింది.
- సింధు జలాల ఒప్పందంపై భారత్- పాకిస్థాన్‌ల మధ్య 118వ ద్వైపాక్షిక సమావేశం జరిగింది.

www.eenadupratibha.net

వార్తల్లో వ్యక్తులు, నియామకాలు, మరణాలు

రాజీవ్ కుమార్

- భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గా మే 15, 2022న బాధ్యతలు స్వీకరించారు.
- ఈయన 25వ ప్రధాన ఎన్నికల కమిషనర్.
- 2025 వరకు ఈయన పదవిలో కొనసాగుతారు.
- 2020లో ఎన్నికల సంఘంలో కమిషనర్‌గా నియమితులయ్యారు.

- అమెరికా నిఘా సంస్థ సీఐఐ మొట్టమొదటి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా భారత సంతతికి చెందిన నందన్ మూల్ చందినీ నియమితులయ్యారు.
- నూతన విదేశీ వ్యవహారాల కార్యదర్శిగా వినయ్ మోహన్ క్వాత్రా నియమితులయ్యారు.
- నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడిగా సుమన్ బేరి మే 1, 2022న బాధ్యతలు స్వీకరించారు.
- లండన్‌కు చెందిన భారతీయ గాయకుడు, టాజ్‌గా ప్రసిద్ధి చెందిన తార్సేమ్ సింగ్ సైనీ మరణించారు.
- ప్రధాని నరేంద్రమోదీ నూతన సలహాదారుడు తరుణ్ కపూర్.
- వైట్‌హౌస్ నూతన ప్రెస్ సెక్రటరీగా నియమితులైన మొదటి నల్లజాతి వ్యక్తి - కరీన్ జీన్ పియరే.
- ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్ డైరెక్టర్ల బోర్డుకు ఐబీఎం ఛైర్మన్ అరవింద్ కృష్ణ ఎన్నికయ్యారు.
- ప్రపంచంలో ఎక్కువసార్లు (26 సార్లు) ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కిన వ్యక్తి - కామీ రీటా (నేపాల్).

⇒ ప్రపంచంలో ఎక్కువసార్లు (10 సార్లు) ఎవరెస్ట్ ఎక్కిన మహిళ- లక్పా షెర్పా (నేపాల్).

- సంతూర్ వాయిద్య విద్వాంసుడు పండిత్ శివకుమార్ శర్మ ఇటీవలె మరణించారు.
- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నూతన ఛైర్‌పర్సన్‌గా నిధి చిబ్బర్ నియమితులయ్యారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ముఖేశ్‌కుమార్ మీనా నియమితులయ్యారు.

మరికొన్ని..

- త్రిపుర సీఎంగా బిప్లవ్ దేవ్ స్థానంలో మానిక్ సాహా నియమితులయ్యారు.
- యునిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్‌గా 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న భారత క్రికెటర్ - సచిన్ తెండూల్కర్.
- బాంబే స్టాక్ ఎక్ఛేంజ్ (BSE) నూతన ఛైర్మన్ - ఎస్. ఎస్. ముంద్రా.
- దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా వినయ్‌కుమార్ సక్సేనా నియమితులయ్యారు.
- ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్, మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రూ సైమండ్స్ రోడ్డు ప్రమాదంలో మరణించారు.
- ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో)లో కీలక కమిటీ ఛైర్మన్‌గా రాజేష్ భూషణ్ నియమితులయ్యారు.
- అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ అథ్లెట్ల కమిటీకి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఛైర్మన్‌గా ఎన్నికైన భారతీయ అథ్లెట్- లవ్లీనా బోర్గాహైన్.
- లండన్‌లో ఒక కౌన్సిల్‌కు తొలి దళిత మహిళా మేయర్‌గా ఎన్నికైన భారత సంతతి మహిళ - మొహిందర్ కె. మిధా
- అంతర్జాతీయ విత్తన సంస్థ అధ్యక్షుడిగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ - కె. కేశవులు
- తెలంగాణలో తొలి లైన్ ఉమన్ - బబ్బూరి శిరీష
- ఎయిరిండియా కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ), మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ)గా క్యాంప్‌బెల్ నియమితులయ్యారు.

గ్రంథాలు-రచయితలు

- ది ఇండియన్ స్టోరీ పుస్తక రచయిత - బిమల్ జలాన్
- లిజన్ టు యువర్ హార్ట్: ది లండన్ అడ్వెంచర్ బుక్ రచయిత - రస్కిన్ బాండ్

www.eenadupratibha.net

సైన్స్ అండ్ టెక్నాలజీ

మంకీ పాక్స్

- మంకీ పాక్స్ రోగులకు క్వారంటైన్‌ను తప్పనిసరిచేసిన మొదటి దేశం బెల్జియం (21 రోజులు).
- మంకీ పాక్స్ అనేది మశూచిలాంటి వ్యాధి. కోతుల్లో దీన్ని 1958లో గుర్తించారు. అందుకే దీనికి మంకీపాక్స్ అని పేరు పెట్టారు.
- మానవుల్లో తొలి మంకీపాక్స్ 1970లో నమోదైంది.
- ఈ వ్యాధి మధ్య, పశ్చిమ ఆఫ్రికాకే పరిమితమైంది. ఇతర ప్రాంతాలకు అరుదుగా వ్యాపిస్తుంది.
- జ్వరం, ముఖంపై దద్దుర్లు, ఒళ్లు నొప్పులతో ప్రారంభమవుతుంది. ఈ లక్షణాలు రెండు నుంచి నాలుగు వారాలుంటాయి.
- పది మందిలో ఒకరు మాత్రమే, చనిపోయే అవకాశం ఉంది.
- మశూచి టీకాలే మంకీపాక్స్ నుంచి కూడా రక్షణ కల్పిస్తాయి.
- వ్యాధి సోకిన జంతువు కరిచినా, ఈ ఇన్‌ఫెక్షన్‌కు గురైన మానవుడి రక్తం, శరీర స్రావాలను తాకినా ఇది సోకుతుంది. తుంపర్లతో వ్యాపిస్తుంది. ఎలుకలు, చిట్టెలుకలు, ఉడతల ద్వారా వ్యాప్తి చెందుతుంది.

మరికొన్ని..

- ఐఐటీ మండి (హిమాచల్ ప్రదేశ్) పరిశోధకులు మధుమేహం చికిత్సకు ఉపయోగపడే PK2 అనే ఔషధం కనుక్కున్నారు.
- 2024లో శుక్రయాన్ ప్రయోగం చేయనున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథన్ తెలిపారు.
- ఇటీవల భారతదేశంలో టమాటా జ్వరం కేసులు కేరళలోని కొల్లం జిల్లాలో నమోదయ్యాయి.
- 35 మిలియన్ ఏళ్ల నాటి అరుదైన పాము శిలాజాన్ని శాస్త్రవేత్తలు లడఖ్‌లో కనుక్కున్నారు.
- భారత నౌకాదళానికి చెందిన రెండు యుద్ధ నౌకలను ముంబయిలోని మజగావ్‌డాక్స్‌లో ప్రారంభించారు. అందులో ఒక దానికి (ప్రాజెక్ట్ 17ఏ) ఆంధ్రప్రదేశ్‌లోని ఉదయగిరి పర్వతశ్రేణి పేరును, మరోదానికి (ప్రాజెక్టు 15బీ) సూరత్ పేరును ఖరారు చేశారు.
- నాసా (యూఎస్ఏ) మొదటిసారిగా చంద్రుడి మట్టిలో మొక్కలు పెంచింది.
- ఏజీఎం - 183 ఎయిర్ లాంచ్‌డ్ ర్యాపిడ్ రెస్పాన్స్ వెపన్ సిస్టమ్‌ను అమెరికా సైన్యం విజయవంతంగా పరీక్షించింది.
- అమెరికాలో తయారైన రెండు ఎఫ్-18 సూపర్ హార్నెట్ యుద్ధ విమానాలు గోవా నౌకాదళంలో చేరాయి.
- ఐఐటీ గాంధీనగర్‌లో 'పరమ అనంత సూపర్ కంప్యూటర్'ను ఏర్పాటు చేశారు.
- 34 ఏళ్లపాటు దేశానికి సేవలందించిన ఐఎన్ఎస్ గోమతి నౌకను భారత నౌకాదళం సర్వీసుల నుంచి ఇటీవల ఉపసంహరించింది.
- ఐఐటీ మద్రాస్ శిశు మరణాల నియంత్రణకు 'SmartNRP' పేరుతో వినూత్న పరికరాన్ని ఆవిష్కరించింది.
- కెనడియన్ బయోటెక్నాలజీ కంపెనీ 'మెడికాగో' పరిశోధకులు మొక్క ఆధారిత తొలి కొవిడ్ వ్యాక్సిన్ తయారుచేశారు.
- భారత్ చేపట్టిన మానవ సహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హ్యూమన్ - రేటెడ్ సాలిడ్ రాకెట్ బూస్టర్ (హెచ్ఎస్ 200)ను ఇస్రో శాస్త్రవేత్తలు మే 13న విజయవంతంగా పరీక్షించారు.
- కొవిడ్‌తోపాటు అనేక ఇతర వ్యాధుల నిరోధానికి టీకాలు తయారు చేసేందుకు వీలు కల్పించే మెసెంజర్ ఆర్ఎన్ఏ (mRNA) సాంకేతికతను హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజీ (CCMB) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

www.eenadupratibha.net

అవార్డులు

గీతాంజలిశ్రీకి బుకర్ ప్రైజ్

◆ గీతాంజలిశ్రీ రచించిన రేత్ సమాధి (హిందీ) నవలకు అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ లభించింది. దీన్ని 'టూంబ్ ఆఫ్ సాండ్' పేరుతో ఆంగ్లంలోకి అనువదించిన అమెరికా రచయిత్రి డైసీరాక్‌వెల్ కూడా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ పొందిన తొలి భారతీయ మహిళగా గీతాంజలిశ్రీ నిలిచారు.

మరికొన్ని..

◆ ఫ్రెంచ్ నవల బెంగాలీ అనువాదం Meursault, contre - enquete (The Meursault Investigation)కి రొమైన్ రోలాండ్ బుక్ ప్రైజ్ 2022 లభించింది. అల్జీరియన్ పాత్రికేయుడు, రచయిత కమెల్ దౌద్ రచించారు. ఇది అతడి తొలి నవల. అనువాదకుడు త్రినంజన్ చక్రవర్తి.

◆ 12వ దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ చిత్రం - జైభీమ్

◆ వ్యవసాయ, వాతావరణ శాస్త్రవేత్త సింథియా రోసెన్‌వీజ్‌కు వరల్డ్ ఫుడ్ ప్రైజ్-2022 లభించింది.

◆ ఝార్ఖండ్ రాష్ట్రానికి వరల్డ్ నో టొబాకో డే అవార్డు-2022 వచ్చింది.

◆ ఫ్రెంచ్ రివేరా ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఎక్సలెన్స్ ఇన్ సినిమా పురస్కారాన్ని నవాజుద్దీన్ సిద్ధిఖీ అందుకున్నారు.

◆ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డ్ - 2021 విజేత శిబానిదాస్.

◆ భారత్‌లో పది లక్షలకు పైగా ఆశా కార్యకర్తలను గ్లోబల్ హెల్త్ లీడర్ పురస్కారంతో డబ్ల్యూహెచ్ఓ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) సత్కరించింది.

◆ వెస్లీ మోర్గాన్‌కి విలియం ఇకాల్బీ ప్రైజ్- 2022 వచ్చింది.

◆ అజయ్ పిరమల్‌కు ప్రతిష్ఠాత్మక కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ బ్రిటిష్ ఎంపైర్ (సీబీఈ) అవార్డు వచ్చింది.

◆ నలుగురు భారతీయ ఫొటోగ్రాఫర్లకు 2022 పులిట్జర్ పురస్కారం వచ్చింది. వారు.. 1) డానిష్ సిద్ధిఖీ 2) అమిత్ దవే 3) సన్నా ఇర్షాద్ మట్టూ 4) అద్నాన్ అబిది

◆ నిర్మల్ దేశ్‌పాండే మెమోరియల్ వరల్డ్ పీస్ ప్రైజ్ 2022 తేజ్‌కౌల్‌కి వచ్చింది.

◆ వడ్లమాని హర్షకు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ అవార్డు వచ్చింది. ఇతను ఫొటో జర్నలిస్టు.

◆ జాన్ ఎఫ్ కెన్నడీ పురస్కారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి వచ్చింది.

రాష్ట్రీయం-తెలంగాణ

◆ హైదరాబాద్ నగరానికి తాగునీటిని అందించేందుకు రూ. 1450 కోట్లతో నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలో జలమండలి చేపడుతున్న సుంకిశాల ప్రాజెక్టు పనులకు మే 14, 2022న కేటీఆర్ భూమి పూజ చేశారు.

◆ హైదరాబాద్ రామంతపూర్‌లోని సెంట్రల్ సైబర్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ (సీఎఫ్ఎన్ఎల్) ఆవరణలో నేషనల్ సైబర్ ల్యాబొరేటరీ-ఎవిడెన్షియల్ పర్పస్ (ఎన్‌సీఎఫ్ఎల్-ఈ)ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా 2022 మే 14న ప్రారంభించారు.

◆ ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకునే విధంగా తెలంగాణ డయాగ్నొస్టిక్స్ వ్యక్తిగత ఆరోగ్య రిపోర్టు యాప్‌ను ఆరోగ్య శాఖ ప్రవేశపెట్టింది.

◆ అమెరికాకు చెందిన ప్రముఖ డిజిటల్ కన్సల్టింగ్ సంస్థ గ్రిడ్ డైనమిక్స్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో తమ కార్యనిర్వహణ కేంద్రాన్ని (ఆపరేషనల్ సెంటర్) ప్రారంభించింది.

◆ గ్రామ పంచాయతీలు పెట్టే ఖర్చుల వివరాలను ఆన్‌లైన్ ఆడిట్ నిర్వహించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రభాగాన నిలిచింది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో తెలంగాణను వరుసగా రెండోసారి నేషనల్ లీడ్ స్టేట్‌గా ప్రకటించింది.

◆ ఎల్ఈడీ టీవీల ఉత్పత్తి సంస్థ రేడియంట్ తెలంగాణలో ప్లాంట్ ఏర్పాటు చేసింది.

◆ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా తెలంగాణ పోలీసులు అందుబాటులోకి తెచ్చిన (హాక్ ఐ) మొబైల్ ఆప్లికేషన్ 31 లక్షల యూజర్లతో దేశంలో రెండో స్థానంలో నిలిచింది. 1.1 కోట్ల యూజర్లతో దిల్లీ పోలీసులు వినియోగిస్తున్న లాస్ట్ రిపోర్టు (Lost Report) మొదటి స్థానంలో నిలిచింది.

◆ బుద్ధిస్ట్ హెరిటేజ్ పార్క్‌ను నల్గొండ జిల్లా (తెలంగాణ)లో ఏర్పాటు చేస్తున్నారు.

◆ 2022-23 ఆర్థిక సంవత్సరానికి దళిత బంధు పథకానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 17,700 కోట్లు కేటాయించింది.

◆ భాగ్యరెడ్డి వర్మ జయంతిని తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రకటించారు.

◆ తెలంగాణలో యూఏఈకు చెందిన లులూగ్రూపు రూ. 500 కోట్లతో ఆహారశుద్ధి పరిశ్రమను ఏర్పాటు చేయనుంది.

◆ దేశంలోనే మూడో అతిపెద్ద హైదరాబాద్‌లోని సోలార్‌జంగ్ పురావస్తు పరిశోధన కేంద్రంలో సోలార్ విద్యుత్ ద్వారా 78 వేల యూనిట్లు ఉత్పత్తి అవుతుంది.

www.eenadupratibha.net

రాష్ట్రీయం-ఆంధ్రప్రదేశ్

- తిరుపతిలో టీటీడీ సహకారంతో టాటా సంస్థ ఆధ్వర్యంలో రూ. 190 కోట్లతో అత్యాధునిక వైద్యపరిజ్ఞానంతో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్‌డ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 2022, మే 5న ప్రారంభించారు.
- అత్యాచార యత్నం కేసుదర్యాప్తు ప్రక్రియను 14 రోజుల్లోనే పూర్తిచేసిన దేశంలో మొదటి రాష్ట్రం ఏపీ.
- నీతిఆయోగ్ విడుదల చేసిన 'రాష్ట్ర ఇంధన సామర్థ్య సూచీలో ఏపీ 13వ స్థానంలో ఉంది.
- వైఎస్ఆర్ సంచార పశుఆరోగ్య సేవలను ప్రారంభించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. రూ. 278 కోట్ల వ్యయంతో 340 పశువుల అంబులెన్స్‌లను ఏర్పాటు చేసింది.
- ప్రతిష్ఠాత్మక 'స్కోచ్ స్టేట్ ఆఫ్ గవర్నెన్స్ రిపోర్ట్ 2021లో గ్రామీణ పాలనలో అత్యుత్తమ విధానాలను అనుసరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రథమ బహుమతి లభించింది.
- కోనసీమ జిల్లా ఐ. పోలవరం మండలం మురమళ్లలో 2022 మే 13న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాలుగో ఏడాది వైఎస్ఆర్ మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,08,755 మత్స్యకార కుటుంబాలకు రూ. 109.75 కోట్లను జమచేశారు. ఒక్కో కుటుంబానికి రూ. 10 వేలు ఇచ్చారు.
- ప్రకాశం జిల్లా కందుకూరు సర్కిల్ పరిధిలోని పలేటివారిపాలెం పోలీసుస్టేషన్ (ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఉంది) 2021 సంవత్సరానికి ఉత్తమ పోలీసు స్టేషన్‌గా నిలిచింది.
- తిరుపతిలో 2021-22 నాలుగో త్రైమాసికం (జనవరి-మార్చి) జగనన్న విద్యాదీవెన కింద 9.73 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ. 709.20 కోట్లను జమచేశారు.

జాతీయం

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5

- కేంద్ర ఆరోగ్యశాఖ 2022, మే 6న జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే - 5ను విడుదల చేసింది.
- 2019-21 మధ్య దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 707 జిల్లాల్లో ఈ సర్వే జరిగింది.
- 6.37 లక్షల కుటుంబాలకు చెందిన 7,24,115 మంది మహిళలు, 1,01,839 మంది పురుషులను సర్వే చేశారు.

ముఖ్యాంశాలు

- ఊబకాయుల సంఖ్య మహిళల్లో 21% నుంచి 24% కి మగవారిలో 19% నుంచి 23% కి పెరిగింది.
- ఏపీలో 8.7%, తెలంగాణలో 8.2% మందికి గర్భసంచి ఆపరేషన్లు జరిగాయి. తెలుగు రాష్ట్రాలు జాతీయ స్థాయిలో మొదటి స్థానాల్లో ఉన్నాయి. జాతీయస్థాయిలో ఈ శాతం 3.3%.
- సంతాన సాఫల్య రేటు 2.2% నుంచి 2% కి తగ్గింది.
- గర్భనిరోధక పద్ధతుల వినియోగం 54% నుంచి 67% కి పెరిగింది.
- కుటుంబ నియంత్రణ పాటించనివారి సంఖ్య 13% నుంచి 9% కి తగ్గింది.
- ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య 79% నుంచి 89% కి పెరిగింది.
- మేనరిక వివాహాల్లో ఒకటి, రెండు, మూడు స్థానాల్లో వరుసగా తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నిలిచాయి. తెలంగాణాది అయిదో స్థానం.
- వారంలో కనీసం ఒక్కసారైనా వార్తాపత్రికలు, మ్యాగజీన్‌లు చదివే అలవాటు తెలంగాణ పురుషుల్లో 41.6% ఆంధ్రప్రదేశ్‌లో 35.1% ఉంది.
- ఇంటర్‌నెట్ వినియోగం తెలంగాణలో 50%, ఏపీలో 41.9%.
- 15-49 మధ్య వయసు వివాహిత మహిళల్లో ఉద్యోగుల సంఖ్య 31% నుంచి 32% కి పెరిగింది.
- బ్యాంకు ఖాతాలున్న మహిళల సంఖ్య గత నాలుగేళ్లలో 53% నుంచి 79% కి పెరిగింది.
- కుటుంబంలో ఒక్కరికైనా వైద్య బీమా అందించడంలో రాజస్థాన్ 88%తో తొలి స్థానంలో ఉంది. 80% తో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం, 69% తో తెలంగాణ 5వ స్థానంలో ఉన్నాయి.
- 5 ఏళ్లలోపు పిల్లల్లో కుంగుబాటు 38% నుంచి 36% కి తగ్గింది.
- కాలుష్యరహిత, పరిశుభ్రమైన పంట ఇంధనం వాడేవారి సంఖ్య 44% నుంచి 59% కి పెరిగింది.

www.eenadupratibha.net

- పారిశుద్ధ్య సౌకర్యాలు 49% నుంచి 70% కి పెరిగాయి.
- దేశంలో బీపీఎల్ కార్డులున్న కుటుంబాల సంఖ్య 2015-16లో 38.6% మేర ఉండగా, 2019-21 నాటికి అది 45.1% కి చేరింది.
- గత అయిదేళ్లలో ద్విచక్ర మోటారు వాహన వినియోగం 37.7% నుంచి 49.7% కి పెరిగింది.
- దేశవ్యాప్తంగా 18-29 ఏళ్ల మధ్య వయసున్న మహిళల్లో 25% మంది, 21-29 ఏళ్ల పురుషుల్లో 15% మంది యుక్త వయసు (టీనేజీ)కు ముందే పెళ్లి చేసుకున్నట్లు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే - 5 తేల్చింది.
- పశ్చిమ్ బంగాలో అత్యధికంగా 42% మంది మహిళలకు యుక్త వయసుకు ముందే పెళ్లయ్యింది.
- బిహార్‌లో అత్యధికంగా 25% మంది పురుషులకు యుక్త వయసుకు ముందే పెళ్లయ్యింది.
- శానిటరీ న్యాప్‌కిన్ల వినియోగంలో తెలంగాణ 81.2%, ఆంధ్రప్రదేశ్ 69.2% గా ఉన్నాయి.
- 15-19 ఏళ్ల వయసు మధ్య తల్లులు అవుతున్న రాష్ట్రాల జాబితాలో మొదటి స్థానంలో త్రిపుర, రెండు, మూడు స్థానాల్లో పశ్చిమ్ బంగా (16%), ఆంధ్రప్రదేశ్ (13%) ఉండగా, తెలంగాణాది (5.8%) 13వ స్థానం.

మరికొన్ని..

- రాజస్థాన్‌లోని 'మియాన్ కా బాడా' రైల్వేస్టేషన్ పేరును మహేష్ నగర్ హాల్ట్‌గా మారుస్తున్నారు.
- ఇటీవల అమిత్‌షా బెంగళూరులో నేషనల్ ఇంటెలిజెన్స్ గ్రిడ్ (న్యాట్ గ్రిడ్) కార్యాలయాన్ని ప్రారంభించారు.
- దేశంలో మొదటి గ్రీన్‌ఫీల్డ్ ధాన్యం ఆధారిత ఇథనాల్ ప్లాంట్‌ను బిహార్‌లో ప్రారంభించారు.
- జమ్మూకశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీ స్థానాల సంఖ్యను 83 నుంచి 90కి పెంచాలని జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ డీలిమిటేషన్ కమిషన్ ప్రతిపాదించింది. (జమ్మూలో 43, కశ్మీర్‌లో 47.)
- దేశంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.
- దేశంలో అత్యధిక నిరుద్యోగిత ఉన్న రాష్ట్రం హరియాణా.
- భారతదేశంలో 2022లో సంభవించిన మొదటి తుపాను అసని. శ్రీలంక ఈ పేరు పెట్టింది. అసని అంటే కోపమని అర్థం.
- ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం తమిళనాడు.
- భారతదేశ మొదటి ఖాదీ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌ను న్యూదిల్లీలో ప్రారంభించారు.
- దేశంలో మొదటి అమృత్ సరోవర్ యూపీలోని రాంపూర్‌లో ప్రారంభమైంది.
- భారత దేశం గోధుమల ఎగుమతులపై నిషేధం విధించింది.
- మణిపూర్‌లో భారత సైన్యం పేద విద్యార్థుల కోసం కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించింది.
- భారత ఆర్మీ గో గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది.
- రాజస్థాన్‌లోని 'రామ్‌గఢ్ విష్ధారి అభయారణ్యం' భారతదేశ 52వ టైగర్ రిజర్వ్‌గా గుర్తింపు పొందింది.
- 2030 నాటికి దేశంలో '6జీ' టెలికామ్ నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.
- CSpace అనే పేరుతో సొంత ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించనున్న మొదటి రాష్ట్రం కేరళ.
- వారణాసి (యూపీ)లోని కాశీ విశ్వనాథుడి ఆలయానికి అత్యంత సమీపంలో జ్ఞానవాపి మసీదు ఉంది. దాని వెనుక కొన్ని హిందూ దేవతల విగ్రహాలున్నాయి.
- బ్రిక్స్ దేశాలకు చెందిన న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ) గుజరాత్‌లో ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనుంది.
- మిజోరంలో 'లెన్రుల్' అనే పేరున్న కొత్త పాము జాతులను గుర్తించారు. లెన్రుల్ అంటే మిజో భాషలో ఎత్తయిన పాము అని అర్థం. సముద్ర మట్టానికి 1,700 మీటర్ల ఎత్తులో ఇవి కనిపిస్తాయి. ఈ పాము శాస్త్రీయ నామం హెర్పెటోరియాస్ ముర్లెన్.
- భారత ప్రభుత్వం ఉజ్వల గ్యాస్ లబ్ధిదారులకు సిలిండర్‌పై రూ. 200 రాయితీని ప్రకటించింది.
- అత్యంత వేగంతో ప్రయాణించగలిగే హైపర్ లూప్ సాంకేతిక విషయంలో ఐఐటీ మద్రాసు విశ్వవిద్యాలయ పరిశోధకులు ముందంజ వేశారు.
- దక్షిణ భారతదేశంలో తొలి ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి మే 26న మోదీ శంకుస్థాపన చేశారు. దీన్ని చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే అంటారు. కర్ణాటకలోని హోస్‌కోటెలో ప్రారంభమై, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా వి.కోట మండలం నెర్నిపల్లి మీదుగా తమిళనాడులోని శ్రీపెరంబుదూర్ వద్ద రహదారి ముగుస్తుంది. దీని మొత్తం పొడవు 262.447 కి.మీ.

www.eenadupratibha.net

- పార్-తాపి నర్మదానది అనుసంధాన ప్రాజెక్టును గుజరాత్ ప్రభుత్వం రద్దు చేసింది.
- భారతదేశంలో బయోడైవర్సిటీ రిజిస్టర్‌ను పొందిన తొలి మెట్రో నగరం కోల్‌కతా.
- రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వం వహిస్తారు.
- 'సెలాపాస్' అనే కొత్త మకాక్ కోతి జాతిని అరుణాచల్ ప్రదేశ్‌లో కనుక్కున్నారు.
- భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా 2021-22 సంవత్సరానికి అమెరికా నిలిచింది.
- కొవిడ్ కారణంగా 2020, మార్చి 11 నుంచి 2022 ఫిబ్రవరి 28 మధ్య తల్లిదండ్రులు, సంరక్షకులను కోల్పోయిన చిన్నారులకు 'పీఎం కేర్స్' పథకం కింద సాయం అందించనున్నారు.
- దేశంలో ప్రప్రథమంగా గుజరాత్‌లోని కచ్ జిల్లాలో పోస్టల్ శాఖ డ్రోన్ సాయంతో టపా పార్సిలు చేరవేసింది.
- గతిశక్తి పేరుగల భారతదేశ మొదటి సెమీ హైస్పీడ్ ఫ్రైట్ రైళ్లను ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (చెన్నై) తయారుచేస్తోంది.
- త్రిపుర కొత్త సీఎంగా మాణిక్ సాహా నియమితులయ్యారు.
- ఉత్తర్‌ప్రదేశ్‌లోని అన్ని మదర్సాలలో మే 12, 2022 నుంచి జాతీయ గీతాలాపన ఉత్తర్వులు అమల్లోకి వచ్చాయి.
- దేశంలో ఎల్-రూట్ సర్వర్‌ను పొందిన మొదటి రాష్ట్రం - రాజస్థాన్.
- ఆసియా ఎన్నికల ప్రాధికార సంస్థల సంఘం కొత్త ఛైర్మన్‌గా భారత్ ఏకగ్రీవంగా ఎన్నికైంది.
- ఆయిల్ ఇండియా లిమిటెడ్ (OIL) అసోంలోని జోర్హాట్‌లో భారతదేశ మొదటి వాణిజ్యస్థాయి హరిత హైడ్రోజన్ ఉత్పత్తి కర్మాగారాన్ని ప్రారంభించింది.

నివేదికలు-సర్వేలు

- ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో (2022) తొలి రెండు స్థానాల్లో నార్వే, డెన్మార్క్ నిలవగా, భారత్‌కు 150వ స్థానం దక్కింది. 180 దేశాల్లో ఈ సర్వే నిర్వహించగా 180వ స్థానంలో ఉత్తరకొరియా నిలిచింది.

⇒ 'రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్' అనే అంతర్జాతీయ సంస్థ ఈ నివేదికను విడుదల చేసింది.

- ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసిన గ్లోబల్ 2000 భారీ సంస్థల జాబితాలో భారత్ నుంచి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు అగ్రస్థానం లభించింది. తర్వాతి స్థానాల్లో వరుసగా ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ నిలిచాయి.
- కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'రక్తహీనత నుంచి విముక్తి కార్యక్రమం' అమల్లో ఆంధ్రప్రదేశ్‌ది తొలిస్థానం. రెండు, మూడు, నాలుగు స్థానాల్లో వరుసగా తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ నిలిచాయి.
- 2022 సంవత్సరంలో అధిక పారితోషికం తీసుకున్న అథ్లెట్‌గా అర్జెంటీనా ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ నిలిచారు. ఆ తర్వాత రెండు, మూడు స్థానాల్లో లెబ్రన్ జేమ్స్, రొనాల్డో నిలవగా, కోహ్లీ 61 వ స్థానంలో ఉన్నాడు.

⇒ యూఎన్ఈపీ ఆహార వృథా సూచిక 2021 ప్రకారం ప్రపంచంలో ఏటా 17% ఆహారం వృథా అవుతోంది.

⇒ దేశంలో ప్రతి ఇంట్లో ఏడాదికి 50 కిలోల ఆహారం వృథా అవుతోంది.

⇒ వృథాలో తొలి రెండు స్థానాల్లో చైనా, భారత్ నిలిచాయి.

⇒ 2020లో 931 మిలియన్ టన్నుల (93.10 కోట్ల టన్నులు) ఆహారం వృథా అయ్యింది.

ఆర్థికరంగం

- ఒకే ఏడాది 100 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించిన తొలి కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ రికార్డ్ నెలకొల్పింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ. 7.92 లక్షల కోట్లకు (102 బిలియన్ డాలర్లు) చేరినట్టు 2022 మే 6న ప్రకటించింది.
- హిందుస్థాన్ జింక్ (హెచ్‌జడ్‌ఎల్)లో ప్రభుత్వ వాటా 29.5% విక్రయించడం ద్వారా రూ. 38,000 కోట్లు వచ్చింది.

www.eenadupratibha.net

అంతర్జాతీయం

2022 స్టేట్ ఆఫ్ ది వరల్డ్ ఫారెస్ట్ రిపోర్ట్

- వరల్డ్ ఫారెస్ట్రీ కాంగ్రెస్ 'స్టేట్ ఆఫ్ ది వరల్డ్ ఫారెస్ట్ రిపోర్ట్'ని 2022, మే 2న విడుదల చేసింది. దీన్ని యూఎన్ఓకు చెందిన ఎఫ్ఏఓ తయారుచేస్తుంది.
- 1990 నుంచి 2020 మధ్య అటవీ నిర్మూలన కారణంగా ప్రపంచం మొత్తం అటవీ ప్రాంతంలో 420 మిలియన్ల హెక్టార్ల (10.34%)ను కోల్పోయింది.
- 2015 నుంచి 2020 మధ్య ఏటా 10 మిలియన్ హెక్టార్ల అడవులు నశించాయి.
- ప్రపంచంలో భూభౌగోళిక ప్రాంతం 4.06 బిలియన్ హెక్టార్లలో 31% అడవులు ఉన్నాయి.
- 1960 నుంచి 30% కొత్త వ్యాధులకు అటవీ నిర్మూలనతోపాటు భూ వినియోగ మార్పులే కారణమని నివేదిక పేర్కొంది.

- పీ75ఐ సబ్‌మెరైన్ ప్రాజెక్టు నుంచి ఫ్రాన్స్ వైదొలగింది.
- కువైట్‌కి చెందిన అల్‌రెజై ఏడు అగ్నిపర్వత శిఖరాలను అధిరోహించాడు. ఈ ఘనత సాధించిన పిన్న వయస్కుడిగా గిన్నిస్ రికార్డు సృష్టించాడు.
- ఇటీవల ఆఫ్గనిస్థాన్ మహిళలను తల నుంచి కాలి వరకు వస్త్రాలను ధరించాలని తాలిబన్ ప్రభుత్వం ఆదేశించింది.
- భారత్‌తో వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించాలని పాకిస్థాన్ కేబినేట్ నిర్ణయం తీసుకుంది.
- స్వదేశీ గంజాయిని వైద్య ప్రయోజనాల కోసం తప్పనిసరిగా పెంచాలని థాయ్‌లాండ్ నిర్ణయించింది.
- ఇజ్రాయెల్‌తో కలిసి భారత్ 75 గ్రామాలను ఆధునాతనంగా తీర్చిదిద్దనుంది.
- యూఏఈ దేశ అధ్యక్షుడు షేక్ ఖలీఫాబిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఇటీవలె మరణించారు.
- యూఏఈ నూతన అధ్యక్షుడిగా షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ నియమితులయ్యారు.
- నాటో కో ఆపరేటివ్ సైబర్ డిఫెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరిన మొదటి ఆసియా దేశం దక్షిణ కొరియా.
- 65,000 మెట్రిక్ టన్నుల యూరియాను శ్రీలంకకు సరఫరా చేసేందుకు భారతదేశం అంగీకరించింది.
- ప్రపంచంలోనే అత్యంత పొడవైన గాజు వంతెనను వియత్నం ప్రారంభించింది.
- ప్రపంచంలోనే అత్యంత పొడవైన సస్పెన్షన్ నడిచే వంతెనను చెక్ రిపబ్లిక్ ప్రారంభించింది.
- తక్కువ ఆదాయ కుటుంబాలకు ఇంటర్నెట్ సేవపై రాయితీలను అందించడానికి అఫర్డబుల్ కనెక్టివిటీ ప్రోగ్రామ్‌ను యూఎస్ఏ ప్రారంభించింది.

మరికొన్ని..

- ఫిలిప్పీన్స్ దేశ నూతన అధ్యక్షుడిగా మార్కోస్ జూనియర్ నియమితులయ్యారు
- హాంకాంగ్ నగర నూతన అధిపతిగా జాన్‌లీ ఎన్నికయ్యారు.
- మొదటి కొవిడ్-19 కేసును మే 12, 2022న నివేదించిన దేశం ఉత్తర కొరియా.
- జమైకాలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ పేరుతో వీధిని, స్మారక చిహ్నాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రారంభించారు.
- ఫ్రాన్స్ ప్రధానమంత్రిగా ఎలిసబెత్ బోర్న్ నియమితులయ్యారు. ఈమె ఆ దేశ రెండో మహిళా ప్రధాని.
- సోమాలియా నూతన అధ్యక్షుడు - హసన్ షేక్ మహమ్మద్.
- ది లాన్సెంట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్ తాజా అధ్యయనం ప్రకారం, కాలుష్యం కారణంగా సంవత్సరానికి ప్రపంచవ్యాప్తంగా 90,00,000 మంది మరణిస్తున్నారు.
- దక్షిణ కొరియా దేశ నూతన ప్రధానమంత్రిగా పోన్‌డక్-సూ నియమితులయ్యారు.
- ఆంటోని అబ్బనీస్ ఆస్ట్రేలియా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.
- 'ఇండో పసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్ వర్క్ (ఐపీఈఎఫ్)' పేరిట 12 ఇండో పసిఫిక్ దేశాల మధ్య వర్తక ఒప్పందం టోక్యోలో కుదిరింది.

1) భారత్ 2) అమెరికా 3) ఆస్ట్రేలియా 4) జపాన్ 5) దక్షిణ కొరియా 6) న్యూజిలాండ్ 7) మలేషియా 8) ఫిలిప్పీన్స్ 9) వియత్నం 10) థాయ్‌లాండ్ 11) సింగపూర్ 12) బ్రూనై

- ఇరాన్ దేశాన్ని ఒకే వారంలో ఎనిమిది దుమ్ము తుపానులు అతలాకుతలం చేశాయి.

www.eenadupratibha.net

- ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల వినియోగాన్ని రద్దు చేసిన దేశం పాకిస్థాన్.
- అమెరికా అధ్యక్ష భవనం శ్వేత సౌధంతోపాటు అన్ని ఫెడరల్ ప్రభుత్వ వెబ్‌సైట్లలో ఆంగ్లంలోని సమాచారాన్ని హిందీ, తెలుగు, గుజరాత్, పంజాబీ వంటి భారతీయ భాషల్లోకి అనువదించి అందించాలని అధ్యక్షుడి సలహా సంఘం సిఫార్సు చేసింది.
- భారత్ - బంగ్లా మధ్య రైలు సేవల పునరుద్ధరణలో భాగంగా జూన్ 1న కోల్‌కతా - ఖుల్నా మధ్య బంధన్ ఎక్స్‌ప్రెస్, కోల్‌కతా - ఢాకా మధ్య మైత్రి ఎక్స్‌ప్రెస్, పశ్చిమ బంగాలోని న్యూజల్పాయ్‌గురి- ఢాకా మధ్య మితాలి ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ప్రారంభమయ్యాయి.
- చేతి తుపాకీ అమ్మకాలపై కెనడా నిషేధం విధించింది.
- భారత ప్రభుత్వం శ్రీలంకకు సహాయం కింద 40 వేల మెట్రిక్ టన్నుల డీజిల్ సరఫరా చేసింది.
- శ్రీలంక నూతన ప్రధానిగా మే 12, 2022న రణిల్ విక్రమసింఘే నియమితులయ్యారు. 1993-94, 2001-04, 2015-18 మధ్య ప్రధానిగా పనిచేశారు.

దినోత్సవాలు

మే 3: అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం

థీమ్: జర్నలిజం అండ్ డిజిటల్ నేజ్

మే 8: వరల్డ్ థలసేమియా డే

థీమ్: వర్కింగ్ విత్ ది గ్లోబల్ కమ్యూనిటీ ఏజ్ వన్ టు ఇంప్రూవ్ థలసేమియా నాలెడ్జ్

మే 8: వరల్డ్ రెడ్ క్రాస్ డే

థీమ్: బి హ్యూమన్ కైండ్ బిలీవ్ ఇన్ ది పవర్ ఆఫ్ కైండ్‌నెస్

మే 10: ఆర్గానియా (ఆర్గానిక్ ట్రీ) అంతర్జాతీయ దినోత్సవం

థీమ్: ది ఆర్గన్ ట్రీ, సింబల్ ఆఫ్ రెసిస్టెన్స్

మే 11: ప్రపంచ వలస పక్షుల దినోత్సవం

థీమ్: లైట్ పొల్యూషన్

మే 11: జాతీయ సాంకేతిక దినోత్సవం

థీమ్: యూన్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ టు సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఎ సస్టెయినబుల్ ఫ్యూచర్

మే 12: అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

థీమ్: నర్సెస్: ఎ వాయిస్ టు లీడ్ ఇన్వెస్ట్ ఇన్ నర్సింగ్ ఎ వాయిస్ టు లీడ్ - ఇన్వెస్ట్ ఇన్ నర్సింగ్ అండ్ రెస్పెక్ట్ రైట్స్ టు సెక్యూర్ గ్లోబల్ హెల్త్

మే 15: అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవం

థీమ్: ఫ్యామిలీస్ అండ్ అర్బనైజేషన్

మే 16: జాతీయ డెంగ్యూ దినోత్సవం

థీమ్: డెంగ్యూ ఈజ్ ప్రివెంటబుల్ లెట్ అజ్ జాయిన్ హ్యాండ్స్ ఫర్ ది టియర్స్

మే 17: ప్రపంచ రక్తపోటు దినోత్సవం

థీమ్: మెజర్ యువర్ బ్లడ్ ప్రెజర్ అక్యురేట్లీ కంట్రోల్ ఇట్, లివ్ లాంగర్

మే 17: ప్రపంచ టెలికమ్యూనికేషన్ డే

థీమ్: డిజిటల్ టెక్నాలజీస్ ఫర్ ఓల్డర్ పర్సన్స్ అండ్ హెల్తీ ఏజింగ్

మే 18: అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం

థీమ్: ది పవర్ ఆఫ్ మ్యూజియం

మే 20: ప్రపంచ తేనెటీగల దినోత్సవం

థీమ్: బీ ఎంగేజ్డ్: సెలబ్రేటింగ్ ది డైవర్సిటీ ఆఫ్ బీస్ అండ్ బీ కీపింగ్ సిస్టమ్

మే 21: నేషనల్ ఆంటీ - టెర్రరిజం డే

మే 22: జీవవైవిధ్య దినోత్సవం

థీమ్: బిల్డింగ్ ఎ షేర్డ్ ఫ్యూచర్ ఫర్ ఆల్ లైఫ్

మే 31: పొగాకు వ్యతిరేక దినోత్సవం

థీమ్: ప్రొటెక్ట్ ది ఎన్విరాన్‌మెంట్

www.eenadupratibha.net

బిట్‌బ్యాంక్

1. ఐపీఎల్-2022లో 'ఆరెంజ్ క్యాప్' ఎవరికి వచ్చింది?

1) చాహల్ 2) బట్లర్

3) డికాక్ 4) కోహ్లి

2. ఐపీఎల్-2022లో 'పర్పుల్ క్యాప్' ఎవరికి వచ్చింది?

1) చాహల్ 2) బుమ్రా

3) అశ్విన్ 4) ఉమ్రాన్ మూడ్

3. దేశంలో ప్రప్రథమంగా ఏ రాష్ట్రంలోని కచ్ జిల్లాలో పోస్టల్ శాఖ డ్రోన్ సాయంతో టపా పార్శిల్ చేరవేసింది?

1) రాజస్థాన్ 2) గుజరాత్

3) మహారాష్ట్ర 4) మధ్యప్రదేశ్

4. 2021-22లో భారత్‌లో అత్యధిక లాభాలు వచ్చిన కంపెనీలో 'ఓఎన్‌జీసీ' ఏ స్థానంలో ఉంది?

1) 3 2) 4 3) 2 4) 1

5. 'ది ఇండియా స్టోరీ' పుస్తక రచయిత?

1) బిమల్‌జలాన్ 2) శక్తికాంత్‌దాస్

3) సుబ్బారావు 4) రఘురామ్‌రాజన్

6. 2022, జూన్ 1 నుంచి భారత్ - బంగ్లాదేశ్ మధ్య ప్రారంభమైన రైలు పేరు?

1) గ్రామీణ ఎక్స్‌ప్రెస్ 2) సింధి ఎక్స్‌ప్రెస్

3) ఢాకా ఎక్స్‌ప్రెస్ 4) మితాలి ఎక్స్‌ప్రెస్

7. 'లిజన్ టు యువర్ హార్ట్: ది లండన్ అడ్వెంచర్' పుస్తక రచయిత?

1) చంద్రబోస్ 2) నందినీశర్మ

3) బిమల్‌జలాన్ 4) రస్కిన్‌బాండ్

8. ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల వినియోగాన్ని రద్దు చేసిన ఆసియా దేశం ఏది?

1) భారతదేశం 2) శ్రీలంక

3) జపాన్ 4) పాకిస్థాన్

9. భారతదేశంలో బయోడైవర్సిటీ రిజిస్టర్‌ను పొందిన తొలి మెట్రో నగరం?

1) చెన్నై 2) ముంబయి

3) హైదరాబాద్ 4) కలకత్తా

10. 2022 అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ గెలుచుకున్న గీతాంజలిశ్రీ రచన?

1) రేత్ సమాధి (అనువాదం టూంబ్ ఆఫ్ శాండ్)

2) రెమ్మినాట్

3) కమిట్‌మెంట్

4) శాండ్‌లైన్

11. అంతర్జాతీయ పర్యాటక సూచీలో భారత్ ర్యాంకు ఎంత?

1) 58 2) 53

3) 54 4) 62

12. 2022 థామస్ కప్ విజేత?

1) చైనా 2) ఇండోనేషియా

3) ఇండియా 4) మలేషియా

13. 2022 ఉబర్ కప్ విజేత?

1) చైనా 2) ఇండియా

3) దక్షిణ కొరియా 4) మలేషియా

14. దేశంలోనే మొట్టమొదటి లైన్ ఉమన్‌గా నిలిచిన తెలంగాణకు చెందిన మహిళ?

1) వి.భారతి 2) అన్వితారెడ్డి

3) బబ్బూరి శిరీష 4) కమలాదేవి

15. మూడు ఖండాలలో మూడు అత్యున్నత శిఖరాలను ఎక్కిన తెలంగాణ మహిళ?

1) వి.భారతి 2) కె.మధులత

3) పల్లె పద్మ 4) అన్విత రెడ్డి

16. ఉబర్ కప్‌లో పాల్గొన్న 14 సంవత్సరాల ఉన్నతి హూడా అనే బాలిక ఏ రాష్ట్రానికి చెందినవారు?

1) కేరళ 2) హరియాణా

3) ఉత్తర్‌ప్రదేశ్ 4) మధ్యప్రదేశ్

17. మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2022 విజేత?

1) నిఖత్ జరీన్ 2) ఎమ్.సీ.మేరీకోమ్

3) సరితాదేవి 4) జెన్నీ

www.eenadupratibha.net

18. ఇప్పటివరకు (2022) ఎంత మంది భారతీయులు ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ నెగ్గారు?

1) 4 2) 6 3) 9 4) 5

19. ఏ దేశ నూతన ప్రధానమంత్రిగా రణిల్ విక్రమసింఘే నియమితులయ్యారు?

1) మలేషియా 2) కెనడా

3) శ్రీలంక 4) సింగపూర్

20. ఏ దేశ నూతన అధ్యక్షుడిగా యూన్‌సుక్-యోల్ నియమితులయ్యారు?

1) మలేషియా 2) సింగపూర్

3) దక్షిణ కొరియా 4) వియత్నాం

21. ఏ దేశ నూతన ప్రధానమంత్రిగా ఎలిసబెత్ బోర్న్ నియమితులయ్యారు?

1) స్పెయిన్ 2) ఫ్రాన్స్

3) వియత్నాం 4) క్యూబా

22. ఏ దేశ నూతన ప్రధానమంత్రిగా ఆంథోని నార్మన్ ఆల్బనీస్ నియమితులయ్యారు?

1) న్యూజిలాండ్ 2) ఫ్రాన్స్

3) ఆస్ట్రేలియా 4) స్పెయిన్

23. నాటోలో చేరడానికి ఈ కింది ఏ రెండు దేశాలు 2022 మే 18న దరఖాస్తు చేశాయి?

1) ఫిన్లాండ్, స్వీడన్ 2) వియత్నాం, క్యూబా

3) జపాన్, చైనా 4) ఈజిప్టు, ఇథియోపియా

24. మిషన్ అమృత్ సరోవర్ పథకం కింద ఏ రాష్ట్రంలోని రాంపుర్ జిల్లా పట్వాయ్ గ్రామంలో అమృత్ సరోవర్‌ను 2022, మే 13 న ప్రారంభించారు?

1) మధ్యప్రదేశ్ 2) రాజస్థాన్

3) మహారాష్ట్ర 4) ఉత్తర్‌ప్రదేశ్

25. 2022, మే 6న తేలియాడే వంతెన ప్రారంభమైన మల్వే బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?

1) కేరళ 2) ఆంధ్రప్రదేశ్

3) గుజరాత్ 4) కర్ణాటక

26. టమాటో ఫ్లూ కేసులు ఇటీవల ఏ రాష్ట్రంలో వచ్చాయి?

1) కర్ణాటక 2) కేరళ

3) రాజస్థాన్ 4) గుజరాత్

27. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీ 2022లో మొదటి స్థానంలో నిలిచిన దేశం ఏది?

1) డెన్మార్క్ 2) నార్వే

3) స్వీడన్ 4) ఫిన్లాండ్

28. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీ 2022 భారత్ ఏ స్థానంలో నిలిచింది?

1) 141 2) 150 3) 155 4) 160

29. అమెరికా గూఢచార సంస్థ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ) చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా నియమితులైన భారతీయ అమెరికన్?

1) నందన్‌దాస్ బోస్ 2) నండ్‌మూల్ చందానీ

3) గిరి ప్రసాద్ 4) అమృతాశర్మ

30. దేశంలో తొలి గ్రీన్‌ఫీల్డ్ ధాన్యాల ఆధారిత ఇథనాల్ ప్లాంట్‌ను ఇటీవల కింది ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

1) రాజస్థాన్ 2) గుజరాత్

3) హిమాచల్‌ప్రదేశ్ 4) బిహార్

31. ఏ రాష్ట్రంలో ఉన్న 'మియాన్ కా బాడా' రైల్వేస్టేషన్ పేరును 'మహేష్‌నగర్ హాల్ట్' రైల్వేస్టేషన్‌గా మారుస్తున్నారు?

1) రాజస్థాన్ 2) తమిళనాడు

3) గుజరాత్ 4) గోవా

32. ప్రధాని నరేంద్ర మోదీ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

1) సంజూన్‌శర్మ 2) తరుణ్‌కపూర్

3) మీనారామ్ 4) చంద్రరావ్

33. జమ్ము-కశ్మీర్‌లో శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన కోసం వేసిన కమిషన్ చైర్మన్ ఎవరు?

1) జస్టిస్ రోహిణి

2) జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయి

3) జస్టిస్ రమణ

4) జస్టిస్ నాగేశ్వర్‌రావు

34. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ నూతన ప్రెస్ సెక్రటరీగా నియమితులైన తొలి నల్లజాతీయురాలు ఎవరు?

1) కొంగిన్ మార్జిన్ 2) కరిన్‌జీన్ పియర్రె

3) రంగిన్‌మార్జిన్ 4) కిరిన్‌కోవ్

35. ఇటీవల 'జాన్ లీ' ఏ దేశ పాలకుడిగా ఎన్నికయ్యారు?

1) చైనా 2) వియత్నాం

3) హాంకాంగ్ 4) సింగపూర్

www.eenadupratibha.net

36. ఎవరెస్ట్‌ను 26 సార్లు ఎక్కిన షెర్పాకామిరీటా ఏ దేశానికి చెందినవారు?

1) భూటాన్ 2) ఇండియా
3) పాకిస్థాన్ 4) నేపాల్

37. రెండో 'ఇండియా-నార్డిక్' సదస్సు ఇటీవల ఎక్కడ జరిగింది?

1) ఇండియా 2) డెన్మార్క్
3) ఫిన్లాండ్ 4) నార్వే

38. "ద స్ట్రగుల్ ఫర్ పోలీస్ రిఫామ్స్" పుస్తక రచయిత ఎవరు?

1) ప్రకాశ్‌సింగ్ 2) గౌతమ్ సవాంగ్
3) కె.ప్రకాశ్‌రావు 4) నలినీరెడ్డి

39. 'మాణిక్ సాహా' ఏ రాష్ట్ర నూతన సీఎంగా ఎంపికయ్యారు?

1) నాగాలాండ్ 2) మిజోరం
3) త్రిపుర 4) మణిపూర్

40. 'షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్' ఏ దేశ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?

1) క్యూబా 2) యూఏఈ
3) ఖతర్ 4) పాకిస్థాన్

41. ఈ కింద ఏ సంవత్సరం నాటికి 6జీ టెలికాం నెట్‌వర్క్ సేవలను భారత్‌లో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు?

1) 2025 2) 2035
3) 2042 4) 2030

42. ఇటీవలె ప్రముఖ కళాకారుడు పండిట్ శివకుమార్‌శర్మ మరణించారు. ఆయన ఏ వాయిద్య ప్లేయర్?

1) తబల 2) సంతూర్
3) సితార్ 4) ఫ్లూట్

43. కింది ఏ దేశానికి చెందిన ట్రాన్స్‌జెండర్ హక్కుల కార్యకర్త అయిన భూమిక శ్రేష్ఠకు అంతర్జాతీయ సాహస మహిళా అవార్డు వచ్చింది?

1) ఇండియా 2) నేపాల్
3) బంగ్లాదేశ్ 4) వియత్నాం

44. స్వదేశీ గంజాయిని వైద్య ప్రయోజనాల కోసం తప్పనిసరిగా పెంచాలని ఇటీవల ఏ దేశం తీర్మానించింది?

1) ఇండియా 2) జపాన్
3) వియత్నాం 4) థాయిలాండ్

45. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నూతన ఛైర్మన్?

1) నిధి చిబ్బర్ 2) నందిని కామిత్
3) కాళీకేశవ్ 4) కుమారి చంద్ర

46. ఎయిర్‌ఇండియా సంస్థ నూతన సీఈవోగా ఎవరు నియమితులయ్యారు?

1) కాంప్‌బెల్ విల్సన్
2) సుందర్ నవీన్
3) కస్తూరి రమేష్
4) జానఫ్ కుమార్

47. ఇటీవల ఏ రాష్ట్రం మదర్సాలలో జాతీయ గీతం ఆలపించడం తప్పనిసరి చేసింది?

1) మధ్యప్రదేశ్ 2) ఉత్తర్‌ప్రదేశ్
3) రాజస్థాన్ 4) గుజరాత్

48. 'రక్తహీనత నుంచి విముక్తి' కార్యక్రమంలో ఏ రాష్ట్రం తొలి స్థానంలో ఉంది?

1) ఆంధ్రప్రదేశ్ 2) మధ్యప్రదేశ్
3) ఉత్తర్‌ప్రదేశ్ 4) హరియాణా

49. 'మోదీ@20: డ్రీమ్స్‌మీట్ డెలివరీ' పుస్తక రచయిత ఎవరు?

1) రామ్‌నాథ్ కోవింద్ 2) పీయూష్ గోయల్
3) జైరాం రమేష్ 4) జైశంకర్

50. కిందివాటిలో నాల్గవ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2022 మస్కట్ ఏది?

1) ధఖడ్ 2) లయన్
3) బేర్ 4) షేర్

51. కేంద్ర ఎన్నికల సంఘం 25వ ప్రధాన ఎన్నికల కమిషనర్?

1) రమేష్ కుమార్ 2) రాజీవ్ కుమార్
3) గిరిప్రసాద్ 4) నందిని రాయ్

52. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఈ కింది ఏ పంట ఎగుమతులపై నిషేధం విధించింది?

1) వరి 2) జొన్న
3) సజ్జలు 4) గోధుమ

www.enadupratibha.net

53. ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసిన గ్లోబల్ 2000 భారీ సంస్థల జాబితాలో భారత్ నుంచి ఏ కంపెనీ అగ్రస్థానంలో నిలిచింది?

1) ఎస్‌బీఐ 2) హెచ్‌డీఎఫ్‌సీ
3) రిలయన్స్ 4) ఐసీఐసీఐ

54. ఫోర్బ్స్ అత్యధిక పారితోషికం పొందే అథ్లెట్ల జాబితాలో 2022లో అగ్రస్థానంలో ఎవరు నిలిచారు?

1) క్రిస్టియానో రొనాల్డో 2) లియోనెల్ మెస్సీ
3) లెబ్రాన్ జేమ్స్ 4) కోహ్లి

55. ఏ దేశ నూతన అధ్యక్షుడిగా మార్కోస్ జూనియర్ నియమితులయ్యారు?

1) క్యూబా 2) వియత్నాం
3) ఫిలిప్పీన్స్ 4) సింగపూర్

56. అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం ఏ రోజు?

1) మే 20 2) మే 24
3) మే 15 4) మే 2

57. ఎత్తైన ప్రదేశంలో ఉండే 'లెన్రుల్' పామును ఇటీవల ఏ రాష్ట్రంలో గుర్తించారు?

1) మణిపూర్ 2) మిజోరం
3) గోవా 4) మేఘాలయ

58. మానవుల్లో 'మంకీ పాక్స్' తొలి కేసును ఏ సంవత్సరంలో గుర్తించారు?

1) 1980 2) 1990
3) 1964 4) 1970

59. దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) గౌతమ్‌నందని 2) వినయ్‌కుమార్ సక్సేనా
3) రజినీశర్మ 4) గీతా నారాయణ్

60. పార్-తాపి నర్మదా నది అనుసంధాన ప్రాజెక్టును ఏ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది?

1) రాజస్థాన్ 2) గుజరాత్
3) మధ్యప్రదేశ్ 4) హరియాణా

సమాధానాలు

1-2,	7-4,	13-3,	19-3,	25-4,	31-1,	37-2,	43-3,	49-4,	55-3,
2-1,	8-4,	14-3,	20-3,	26-2,	32-2,	38-1,	44-4,	50-1,	56-3,
3-2,	9-4,	15-4,	21-2,	27-2,	33-2,	39-3,	45-1,	51-2,	57-2,
4-3,	10-1,	16-2,	22-3,	28-2,	34-2,	40-2,	46-1,	52-4,	58-4,
5-1,	11-3,	17-1,	23-1,	29-2,	35-3,	41-4,	47-2,	53-3,	59-2,
6-4,	12-3,	18-4,	24-4,	30-4,	36-4,	42-2,	48-1,	54-2,	60-2.



బి. ధనమోహన్ రెడ్డి,
విషయ నిపుణులు

www.eenadupratibha.net

NSDL
Technology, Trust & Reach
The
International
Booker
Prize
SUB JUNIOR - MENS NATIONAL HOCKEY INDIA CHAM SHIP